# పర్వత శిఖరాలు మరియు లోయలు

### చదువుటకు నియమించినవి #18

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).
  H. హేరోదు భూ భాగం నుండి మరోసారి దూరమగుట.
    1. గలిలయలో: యేసు శిష్యులు మరోసారి ఆయనకు వ్యతిరేకించారు – దాని వెంట ఆచోటు విడుచుట జరిగింది (మత్తయి 15:39బి–16:12; మార్కు 8:10–21).
    2. బెత్సయిదాలో: గుడ్డివాడు బాగగుట (మార్కు 8:22–26).
    3. ఫిలిప్పుదనబడిన కైసరు వద్ద: మంచి ఒప్పుకోలు (మత్తయి 16:13–20; మార్కు 8:27–30; లూకా 9:18–21).
    4. కైసరుదైన ఫిలిప్పీ సమీపంలో: ప్రభువు తన మరణాన్ని ముందుగా తెలిపారు (మత్తయి 16:21–28; మార్కు 8:31–38; లూకా 9:22–27).
    5. కైసరుదైన ఫిలిప్పు వద్ద (హెర్మోను పర్వతము మీదనా?): రూపాంతరం (మత్తయి 17:1–13; మార్కు 9:2–13; లూకా 9:28–36).

## పరిచయం

గతపాఠంలో, ప్రభువైన యేసు గలిలయనుండి పలుమార్లు తొలిగిపోయినట్టు మనం చూచాం:[1] గలిలయ సముద్రపు తూర్పు ప్రాంతానికి, ఫినీకేలోని తూరు, సీదోనులకును వెళ్లినట్టు చూచాం. ఈ పాఠంలో, ఈ సారి ఉత్తరపు అంచుకు, కైసరు ఫిలిప్పు ప్రాంతంలోని పర్వత ప్రాంతానికి ఆయన వెళ్లారు.

అలా వెళ్లిన ప్రతిసారి విశేషాంశాలు జరిగాయి. ఉదాహరణకు, వాటిలో ఒక దానియందు, ప్రభువు అయిదు వేలమందికి ఆహారం పెట్టారు, నీళ్లమీద నడిచారు. ఏదియెలాగున్నా, వాటిలో ఏదియు యింత ఘనమైన సంభవంగా గుర్తింపు పొందలేదు. ఒక్క వారం రోజులలోనే ఈ సంభవాలన్నీ జరిగాయి: మంచి ఒప్పుకోలుతో సంఘమును కట్టే క్రీస్తు సంకల్పము; క్రీస్తు మరణము, పునరుత్థానము, మరియు రెండవ రాకడ, రూపాంతరములనేవి అపార్థంకాని మాటల్లో చెప్పబడ్డాయి. ప్రభువు చేసిన అసాధారణమైన చర్యల కాలమని ఈ కాలాన్ని వ్యాఖ్యానకర్తలందరు ఒప్పుకొంటున్నారా – శిఖరాగ్రపు కాలము, తన పరిచర్యలో మలుపు తిరిగిన కాలము.

ఈ పాఠాన్ని "పర్వత శిఖరాలు మరియు లోయలు" ఆని నేను పిలుస్తున్నాను ఎందుకంటే, యిది ప్రభువునకు ఎక్కువ ఉద్వేగాలు కలిగించిన కాలం (మార్కు 8:12ఎ చూడు). సంపూర్ణంగా నరుడై ఉన్న యేసు "అన్ని విషయములలో" తన సాటి మనుషుల వంటి వాడు కావలసివచ్చెను (హెబ్రీ. 2:17): ఆయన సంతోషముగాను (లూకా 10:21), దుఃఖంతోనూ (లూకా 19:41; యోహాను 11:35). ఈ పఠనంలో, యేసు హృదయ పరితాపకరమగు లోయలోనుండి ఉన్నతమైన శిఖరాగ్రాలకు అక్కడ నుండి తిరిగి లోయ లోనికి తిరగడాన్ని చూస్తాం.

మన ఈ పఠనంలో, ప్రభువు హృదయాన్ని మరింత ఎక్కువగా కనుగొందాం. మనలను గూర్చి కూడా మనం ఎక్కువగా తెలిసికొందాం.

## లోయలో: యేసు అలసట చెందారు

## (మత్తయి 15:39-16:12; మార్కు 8:10-21)

మన పాఠం ఆరంభంలో, ప్రభువు యిప్పుడే గలిలయకు తిరిగివచ్చారు–అంటే మగదాను దల్మనూతా అను ప్రాంతానికి వచ్చారు (మత్తయి 15:39; మార్కు 8:10). ఇది మగ్దాల అనే గ్రామానికి దగ్గర స్థలమైయుండవచ్చు. ఉత్తర తిబెరయకు నాల్గు మైళ్లలోగా ఉండవచ్చు.[2]

### తన విరోధులు కలతపరచారు

క్రీస్తు వచ్చినప్పుడు, తన పాత విరోధులైన పరిసయ్యులు కన్పించి ఆయనతో వాదం ఆరంభించారు (మార్కు 8:11ఎ). వింతగా, వారు సద్దూకయ్యులను వెంటబెట్టుకొని వచ్చారు (మత్తయి 16:1). మన పఠనంలో ముందుగా సద్దూకయ్యులను గూర్చి చదివాం,[3] అయితే వారు సువార్త రచనలలో ప్రస్తావించబడింది యిదే తొలిసారి. సాధారణంగా, పరిసయ్యులు కద్దూకయ్యులు (భయంకరమైన శత్రువులు) గర్భ శత్రువులు. వారిద్దరికి యేసు సమస్యగా మారినందున, ఆయనను నాశనం చేయడానికి[4] వారు మిత్రులయ్యారు. రాజకీయాలలోవలె, ద్వేషము "వింతైన బాంధవ్యాలను" రూపొందిస్తుంది.[5]

ఈ సందర్భంలో, పరిసయ్యులు గతంలో ఉపయోగించిన సవాలునే తిరిగి ఉపయోగించబూనారు: "ఆయనను శోధించుచు, ఆకాశమునుండి యొక సూచకక్రియ చూపుమని ఆయననడిగి ఆయనతో తర్కింపసాగిరి" (మార్కు 8:11బి; మత్తయి 12:38–42; 16:1; యోహాను 2:18). ప్రభువు వందలకొలది అద్భుతములు చేసినందున, వారు వాస్తవంగా ఏమి కోరుతున్నారో చెప్పడం కష్టం – ఆయన మృతులను సయితం బ్రదికించారు. "ఆకాశమునుండి"[6] అనే మాటలో ప్రాముఖ్యత ఉండవచ్చు (మత్తయి 16:2, 3). యెహోషువ వలె సూర్యుని, చంద్రుని ఆపుమని వారు కోరుకుంటున్నారేమో (యెహోషువ 10:12, 13). లేక ఏలీయావలె అకాశమునుండి అగ్ని దిగి రమ్మని గాని (1 రాజులు 18:38) మరేమైనా గాని వారు కోరియుండవచ్చు.

మార్కు ప్రకారము, పరిసయ్యుల సద్దూకయ్యుల తర్కం, ఆయన "ఆత్మయందు పెద్ద

నిట్టూర్పు" విడిచేలా చేసియుండవచ్చు (మార్కు 8:12). ఏ అద్భుతము, అది ఎంత పెద్దదైనా, వారిని తృప్తిపరచలేదని ఆయనకు తెలుసు.[7] "కాషాయి రంగు చూపించు, అప్పుడు నేను నమ్ముతాను" అని గుడ్డివాడు అన్నట్టు అది ఉంది. వారి కన్నులు మూసికొని పోయాయి; వారి హృదయాలు కఠినమైపోయాయి; వారు ఒప్పింపబడే మార్గమే యిక లేదు.

ప్రభువు వారికి ఒక చిన్న జవాబు యిచ్చారు. ఆకాశం వైపు చూచి మీరు వాతావరణాన్ని ముందుగా సూచింపగలరు.[8] అయినా వారు పరపక్ష ద్వేషం కలిగి యున్నందున యేసును, ఆయన పరిచర్యను చూచి ఆయన ఎవరో వారు గుర్తుపట్టలేక పోయారు. (మత్తయి 16:2, 3).[9] ఆయన తీర్మానం యిలా చెప్పారు, "వ్యభిచారులైన చెడ్డతరము వారు సూచక క్రియనడుగుచున్నారు, అయితే యోనాను గూర్చిన సూచక క్రియయేగాని మరి ఏ సూచక క్రియయైన వారి కనుగ్రహింపబడదని వారితో చెప్పి వారిని విడిచి వెళ్లి పోయెను" (మత్తయి 16:4). తన పునరుత్థానానికీ దైవత్వానికీ యిది కడపటి రుజువు (రోమా 1:4 చూడు). యోనా మూడు దినములు గొప్ప చేప గర్భంలో ఉన్నట్టు క్రీస్తు మూడు దినములు సమాధిలో ఉంటాడనేది పోలిక (మత్తయి 12:40).[10]

**తన స్నేహితులు ఆయనను నిరాశపరచారు**

ప్రభువు గలిలయలో కాలం గడుప సంకల్పించుకున్నట్టయితే, తన శత్రువులు సమయానికి రావడం అసాధ్యమయ్యేదే. అప్పటికప్పుడే, "ఆయన వారిని విడిచి వెళ్లిపోయారు" (మత్తయి 16:4బి). మరోసారి వారు నావ ఎక్కి గలిలయ సముద్రపు తూర్పుదిశగా పయనించారు (మార్కు 8:13) – ఈసారి బేత్సయిదా ప్రాంతానికి వెళ్లారు.[11]

ఈ ప్రయాణంలో, క్రీస్తు తన శిష్యులకు ఒక హెచ్చరిక నిచ్చారు: "చూచుకొనుడి, పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిపిండిని గూర్చి జాగ్రత్తపడుడని వారితో చెప్పెను" (మత్తయి 16:6). "హేరోదు పులిసిన పిండిని గూర్చియు జాగ్రత్త పడుడని" ఆయన వారితో అన్నారు[12] (మార్కు 8:15). హేరోదీయులు పరిసయ్యులతో కలిసి ప్రభువును లయపరచడానికి, అప్పటికే పనిచేస్తున్నట్టున్నారు (మార్కు 3:6).[13]

పులిపిండి అనేది లేఖనాల్లో పలుకుబడికి ప్రత్యేకించి ప్రతికూలమైన పలుకుబడికి సూచనగా ఉపయోగింపబడింది.[14] ఆయనను మెస్సీయగా అంగీకరింపకుండ ఆ గుంపులువారు చేసే ఉపదేశం ప్రజలను ఆటంకపరచియుండవచ్చు. మరియు మెస్సీయను గూర్చియు ఆయన రాజ్యమును గూర్చియు ముందుగా ఏర్పరచుకున్న భావాలతో ఆయన శిష్యులు పెనుగులాడుతున్నారు. ముందుగా ఏర్పరచుకొన్న భావాలవలన సత్యం చూడలేని వారిని గూర్చి జాగ్రత్తగా ఉండుడి అన్నట్టు ప్రభువు హెచ్చరికను తలంచవచ్చు.

క్రీస్తు దేనిని గూర్చి మాట్లాడుతున్నాడో అపొస్తులులకు గ్రహింపు కాలేదు. "పులి పిండిని" గూర్చిన పదం, ఆహారం గురించి అన్నట్టు వారికి వినిపించింది. ప్రభువు ప్రయాణం తటాలున ప్రారంభించినందువలన, వారు తమతో ఒక రొట్టెను మాత్రమే తీసికొని రాగలిగారు (మార్కు 8:14). ఈ ప్రయాణం కొరకై తగిన భోజన ఏర్పాట్లు చేయనందుకు ప్రభువు వారిని గద్దించినట్టు వారు తలంచారు (మత్తయి 16:7; మార్కు 8:16).

వారి గ్రహింపును బట్టి ప్రభువు కలత చెందారు – "అల్ప విశ్వాసులారా" అని

ఆయన వారిని మందలించారు (మత్తయి 16:8). ఇటీవల ఆయన అయిదు వేల మందికి ఆహారం పెట్టిన స్థలానికి వారు సమీపంగానే ఉన్నారు (లూకా 9:10–17), నాలుగు వేలమందికి ఆహారం పెట్టిన చోటుకును వారు దూరంగా లేరు. (మార్కు 7:31; 8:1–9).[15] అల్పమయిన ఆహార వస్తువులతో వేలకొలది మందికి ఆయన ఆహారం పెట్టగలిగినప్పుడు (మత్తయి 16:9, 10), ఒక్క రొట్టెతో వారి చిన్న గుంపును ఆయన పోషించగలడన్న సంగతిని వారు గ్రహించియుండాలి – గనుక ఆయన మనస్సులో భౌతికమైన ఆహారము లేదన్న సంగతిని వారు గ్రహించి యుండాలి. అయితే కడకు – "రొట్టెలు పులిసిన పిండిని గూర్చి కాదుగాని పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి బోధను గూర్చియే జాగ్రత్తపడవలెనని ఆయన తమతో చెప్పెనని వారు గ్రహించిరి" (మత్తయి 16:12).

## లోయలో: యేసు గట్టిగా[16] (కాని ...)
## (మార్కు 8:22-26[17])

సాధారణంగా ఉన్నట్టు, గలిలయనుండి వెలుపలికి వెళ్లడానికి ప్రభువు వారికి పలురకములైన లేక బహుముఖ కారణం ఉంది: ఆయన తన శత్రువులనుండి దూరంగా ఉండగోరారు (మత్తయి 16:4బి; మార్కు 8:13), అయితే ఆయన తన అపొస్తలులతో ఒంటరిగా కొంత సమయాన్ని గడపకోరుతున్నాడు కూడా. ఆయన మరణ కాలం ఆసన్నమౌతున్నకొలది, ఈ రెండవ కారణం, చాలా ప్రాముఖ్యతను సంపాందించు కొంటుంది (మార్కు 8:31). ఆయన ఉత్తర దిశగా, కైసరయ ఫిలిప్పీకి వెళ్లగోరారు. అక్కడ ఆయనకు తక్కువ అంతరాయాలు ఉంటాయి.

వారు ఆ దిశగా ప్రయాణమై బేత్సయిదాకు చేరుకున్నారు (మార్కు 8:22ఎ). ఈ బేత్సయిదా – జూలియాస్ సముద్ర తీరానికి ఈశాన్య దిశగా ఉంటుంది.[18] వారు ఆ ప్రయాణానికి చేరుకున్నప్పుడు, "అక్కడి వారు ఆయన యొద్దకు ఒక గ్రుడ్డివాని తోడుకొని వచ్చి, వాని ముట్టవలెనని ఆయనను వేడుకొనిరి" (22 వ.). వారి మనవిని క్రీస్తు తోసిపుచ్చలేదు. ఎప్పటివలెనే, ఆయనకు కనికరము ఉంది – అయితే జనసమూహము ఆయన చుట్టు మూగకుండుటకై దీన్ని దాటివేయాలని ఆయన అనుకున్నట్టున్నారు. అతనిని స్వస్థపరచకముందు, (23ఎ వ.) ఆ మనిషిని ఆయన పట్టణానికి వెలుపలికి తోడుకొని పోయారు. తరువాత వానిని బాగుచేసి, ఎవనితో ఏమియు చెప్పక తన యింటికి వెళ్లిపొమ్మన్నారు. (26 వ.).

ఈలాటి స్వస్థత కార్యంలో పలు అసాధారణమైన లక్షణాలున్నాయి. తాను శుద్ధిచేసిన వారిని క్రీస్తు ఎప్పుడో ఒకసారి ముట్టారు. మరొకసారి బాగుచేయుటలో ఉమ్మివేసి బురదచేసిన దానిని ఉపయోగించారు (మార్కు 7:33, 34).[19] అయినా, ఈ సంఘటనలో అసాధారణమైన కార్యమేమంటే, ఈ అద్భుతం రెండు అంచలుగా చేయబడింది.[20] విశ్వాసాన్ని గూర్చిన వారి గ్రహింపులో రెండింటి మధ్య శిష్యులు కొట్టుమిట్టాడు తున్నందువల్ల, విశ్వాసమనేదానికి యిది ప్రయోగాత్మకమైన ఉదాహరణగా ఉండడానికి

ఉద్దేశింపబడినట్టు చెప్పబడుతుంది. ఇంతకు యిందులో ప్రభువు ఉద్దేశమేమో నిజంగా మనకు తెలియదు.

తాకుట, ఉమ్మివేయుట, అందులో రెండు అంచలుగా చేయబడిన ఈ అద్భుతం తాత్కాలికమయింది. శక్తి నిరూపణలో కాక వ్యక్తిలో ఉన్నట్టు తెలపడానికి రకరకాలైన పద్ధతులను ఉపయోగించారు.

## పర్వత శిఖరం మీద: యేసు హెచ్చింపబడ్డారు
## (మత్తయి 16:13-20; మార్కు 8:27-30; లూకా 9:18-21)

జూలియాస్ – బేత్సయిదా నుండి, ఫిలిప్పుదైన కైసరు ప్రాంతానికి వచ్చి చేరుకునే వరకు క్రీస్తూ ఆయన శిష్యులూ తమ ప్రయాణాన్ని కొనసాగించారు. తానెవరైయున్నారో వారు నిజంగా గ్రహించారా అనే ప్రశ్నను ఆయన తన అపొస్తలులనడిగారు.[21] తన శిష్యులకిది బహు ప్రాముఖ్యమైన ప్రశ్నయైయున్నది.

### ప్రత్యేకమైన పరీక్ష

క్రీస్తు ప్రార్థించిన తరువాత (లూకా 9:18), ఆయన తన శిష్యులను పిలిచి యిలా అడిగారు: "మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారు?" (మత్తయి 16:13). అందుకు వారు, "కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి" (మత్తయి 16:14; మార్కు 6:14–16; లూకా 9:7, 8).[22] మనుష్యులలో ప్రతిఒక్కడు అసాధారణమైన దేవుని సేవకులైయున్నారు. ఇది పొగడ్తగా కన్పించవచ్చు – అయితే అది పొగడ్తకాదు. అది తిరస్కారము: యేసు మెస్సీయాయైయున్నాడన్న సత్యాన్ని నిరాకరించుటయే ఔతుంది.[23]

యేసు వారికి అన్నింటిలో ముఖ్యమైన ప్రశ్నను వేశాడు: "మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారు?" (మత్తయి 16:15). వాగ్దానం చేయబడిన మెస్సీయా ఆయనే యని శిష్యులు మొదటిగా అనుకొని ఆయనను వెంబడించారు (యోహాను 1:41, 49)– అయితే ఆయన మెస్సీయను గుర్చిన వారి జాతీయ నిరీక్షణను నెరవేర్చలేదు. కొంత కాలంమట్టుకు బహు జనసమూహాలు ఆయనను వెంబడించాయి. అయితే జనుల మధ్య ఆయన పలుకుబడి లేక జనాభిప్రాయం తగ్గనారంభించింది (యోహాను 6:66). దీనినంతటి వెలుగులో, ఆయన శిష్యులు ఆయన యందు యింకను నమ్మిక యుంచారా? ఆయన మెస్సీయా అని వారికి నిశ్చయంగా, మరి నిశ్చయంగా తెలుసా?

"మంచి ఒప్పుకోలు" అని పిలువబడే దాన్ని పేతురు పలికాడు.[24] "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" (మత్తయి 16:16).[25] "మెస్సీయ" అనే దానికి "క్రీసు" అనేది గ్రీకు రూపం. ప్రవక్తలచే పలుకబడి, యూదా జనాంగంచే కనిపెట్టబడుతున్నవాడు యేసేనని పేతురు నిజంగా స్థిరపరచాడు.

## ప్రత్యేకమైన వివరణ

క్రీస్తు స్వరంలో సంతోషముందని తలంచడం కష్టం కాదు. అందుకు యేసు – "సీమోను బర్‌యోనా,[26] నీవు ధన్యుడవు, పరలోకమందున్న[27] నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేగాని నరులు నీకు బయలుపరచలేదు. మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును" (మత్తయి 16:17, 18ఎ).

"పేతురు," "బండ" అనే పదాలమీద తర్కం రేగింది. సంఘము పేతురు మీద కట్టబడినట్టు కథోలిక్కులు అంటారు.[28] పేతురు అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "రాయి" అనే అర్థమున్న మాట నిజమే. 18వ వచనంలోని రాళ్లకు ప్రభువు రెండు వేరైన పదాలనుపయోగించారు. "పేతురు" అని తర్జుమా చేయబడిన పదానికి *petros* (పెట్రాస్) అంటే "rock" "రాయి" అని అర్థం – అయతే యేసు "rock" అనే పదానికి రెండు వేరైన పదాలను 18వ వచనంలో ఉపయోగించాడు. "పేతురు" అనే దానికి *petros* అనేది గ్రీకు పదం, "rock" అనే పదానికి *petra* అనేది గ్రీకు పదం. అంత మాత్రమేగాక, మొదటి పదం పురుష లింగంలోను, రెండవ పదం స్త్రీలింగంలోను వినియోగింపబడింది. పైగా మాటల అర్థం కూడా వ్యత్యాసంగా ఉంది. W. E. Vine యిలా వ్రాశాడు: "*petra*" పెద్ద బండను సూచిస్తుంది, *petros* అంటే రాయి – తేలికగా త్రోయబడేది లేక కదిలింపబడేది."[29]

ప్రభువు ఇక్కడ మాటలను నేర్పుతో ఉపయోగించారు. రాయిని చేతులపై ఎగురవేసి, "నీవు పేతురువు, "*petros*" రాయి అని చెప్పినట్టు నేను ఊహించాను. "*petras*" కదలక స్థిరంగా నిలిచి ఉండేది బండ. కావాలనే ప్రభువు ఈ పదాలను ప్రయోగించారు. ఫిలిప్పుదైన కైసరు ప్రాంతంలో ఉన్న స్థిరమైన పునాదిని సూచించి – "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" అని ఆయన అన్నారు.

తాను సంఘం కడతానని ప్రభువు తెలిపిన బండ ఏది? కథోలిక్కులు కాని ఎక్కువ మంది వ్యాఖ్యానకర్తలు – పేతురు ఒప్పుకున్న ఆ గొప్ప ఒప్పుకోలు[30] అనే స్థిరమైన బండమీద అని అంటారు. ఉదాహరణకు, J. W. McGarvey యిలా అన్నాడు :

> అలంకారములో యేసు తానే కట్టువాని స్థానాన్ని ఆక్రమించినందునను, సీమోను పేతురు తాళపు చెవిని చేపట్టినందునను, వారిద్దరిలో ఎవడును సరిగా పునాదిగా ఎంచబడరు. అందువలన పేతురు అప్పుడే చేసిన ఒప్పుకోలు పునాదియైయుండవలెను. ఎందుకంటె అలాటి వర్తింపుకు లభించేది మిగిలిపోయింది ఆ ఒక్కటే.[31]

పేతురు/బండ వితర్కం ఈ సందర్భంలోని ప్రాధాన్యతను తెలియనీయకుండ చేయడం ఎంత విచారకరం! పేతురు ఒప్పుకోలుచే ప్రోత్సహింపబడి, భవిష్యత్తు బయలు పరచుటకు ఆయన అపొస్తలులు సిద్ధముగా ఉన్నట్టున్నారు. అందునుబట్టి, సంఘమును స్థాపించుతాననే ఒక ఉలికిపడే ప్రతిపాదనను ఆయన చేశారు, అది ఆయన సంఘం (ఎఫెసీ. 1:22, 23; 2:16; 3:10, 11; 4:4; కొలస్సీ. 1:18). అది "ఉలికిపడే" ప్రతిపాదన అని నేను ఎందుకు అన్నానంటే, అది సంపూర్ణంగా ఎదురుచూడనిదై యుండాలి. భౌతికమైన, పదార్థసంబంధమైన రాజ్యమనే యూదుల భావనకు యిది పొంతనలేనిదైనట్టుంది.

ఈలాటి ప్రకటన చేయడంలో, దీనితో మెస్సీయా రాజ్యము అనే యూదుల భాషాపదాలను క్రీస్తు పూర్తిగా విడిచిపెట్టలేదు (మత్తయి 16:19 చూడు). అయితే, ఆయన యింతకు ప్రకటించేదేమంటే – ఆయన రాజ్యము భౌతికమయ్యింది కాదు. ఆత్మసంబంధమైనదని, ఒక రాజకీయ సంస్థను స్థాపించడంలో ఆయనకు ఏమి ఆసక్తి ఆలోచన లేదు. ఆయన తన సంఘమును కట్టబోతున్నారు.

క్రొత్త నిబంధనలో, "సంఘము" అనేది యిక్కడ తొలిగా ఉపయోగింపబడింది, కాని నిశ్చయంగా యిది చివరిది కాదు. సంఘము అనే పదం క్రొత్త నిబంధనలో వందకంటే ఎక్కువ సార్లు ఉపయోగింపబడింది.[32] క్రీస్తు పునరుత్థానము మరియు సంఘ/ రాజ్యస్థాపన తరువాత, క్రీస్తును వెంబడించే జనుల కూటమని వర్ణించుటలో యిది బహు ఎక్కువగా వాడిన పదమైయుంది.

మత్తయి 16:18, 19లో క్రీస్తు పేతురుతో చేసిన ప్రతిపాదనకు తిరిగి వద్దాం. మెస్సీయ రాజ్యము లయముకానిదని దానియేలు ప్రవచించాడు (దానియేలు 2:44ఎ). తన సంఘ/ రాజ్యము ఎన్నటికి నశించదని క్రీస్తు యిప్పుడు ప్రకటించారు. "మరియు పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని" (మత్తయి 16:18బి). "పాతాళము" మృతుల యొక్క అదృశ్య లోకం.[33] ప్రతివ్యక్తికి పాతాళలోక ద్వారం మరణం. యేసు మరణం సంఘమును లయపరచదు: యేసును సిలువ నెక్కించడం వలన దేవుని సంకల్పాన్ని పాడుచేయవచ్చునని అపవాది తలంచియుండవచ్చు. అయితే సంఘము యొక్క ఉనికికి ఆయన మరణం తప్పని సరియైయుంది (అపొ. 20:28; ఎఫెసీ. 5:23, 25). సంఘ సభ్యుల మరణము సహా సంఘమును లయపరచజాలదు.[34] తరువాత, అపవాది క్రైస్తవులకు వ్యతిరేకంగా హింసను రేపుతాడు, కాని వాని నిరంకుశత్వం సంఘాన్ని లయపరచేదానికి బదులు విస్తరింపజేస్తుంది (అపొ. 8:1–4).

తనకు బదులిచ్చిన అపొస్తలుని ఈ వాగ్దానంతో బహుకరిస్తున్నాడు: "పరలోకరాజ్యము యొక్క తాళపుచెవులు నీ కిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధింతువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేనిని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను" (మత్తయి 16:19).

వాగ్దానంలో రెండవ భాగం బంధించుట విప్పుట – పేతురుకు ప్రత్యేకించిన ఆధిక్యత తరువాత ఈ ఆధిక్యత తక్కిన అపొస్తలులకును విస్తరింపజేయబడింది. (మత్తయి 18:18). లేఖనం ఏమంటుదో గమనించు: "భూమి మీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడును; భూమి మీద మీరు వేటిని విప్పుదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."[35] అపొస్తలుల యొక్క దైవ ప్రేరేపిత ఉపదేశముయొక్క ప్రాముఖ్యతను యేసు నొక్కి చెప్పుతున్నారు. (అది మనుష్యులను బంధించుతుంది, విప్పుతుంది కూడా.) అయితే వారు తమ సందేశానికి మూలమైనవారు కారు: బంధించడమైనా, విడిపించడమైనా పరలోకంలో జనిస్తుంది. తురువాత కేవలం అప్పుడు మాత్రమే అపొస్తలులు దైవ ప్రేరేపణవలన భూమిమీద "బంధిస్తూ" "విప్పుతూ" ఉంటారు.

పేతురుకు ఒక్క ప్రత్యేకమైన ఆధిక్యతను ప్రభువు యిచ్చారు: "పరలోక రాజ్యము

యొక్క తాళపుచెవులు నీకిచ్చెదను." తాళముల ప్రాథమిక ఉద్దేశం తెరిచి, ప్రవేశానికి అనుమతించడం. యూదులును, అన్యజనులును ఎలా రక్షణపొందుదురో మొదట తెలిపే బాధ్యత పేతురుది (అపో. 2:14-43; 10:24-43, 47; 15:7). సంఘ/రాజ్యంలో ప్రవేశించే (మార్గం) ద్వారం తెరవడం. ఎలా రక్షింపబడాలో ప్రజలకు తెలిపే ఆధిక్యత అనుభవించింది పేతురు ఒక్కడు మాత్రమే కాదు; అపొస్తలులందరు రక్షణ సందేశాన్ని ప్రకటించినవారే. పేతురు యొక్క ఆధిక్యత ఏమంటే - మొదటిగా అలా చేయడం.

అది ఉత్సాహకరమైన దినం. శిష్యులు నేర్చుకోవలసింది ఎంతో ఉంది; అయితే వారి విశ్వాసము చెరగక ఉంది. ప్రభువు ఆనందించి ఉంటారు. అయితే "తాను క్రీస్తు అని యెవనితోను చెప్పవద్దని ఆయన తన శిష్యులకు ఖండితముగా ఆజ్ఞాపించెను" (మత్తయి 16:20). ఈ సత్యాన్ని ధైర్యంగా ప్రకటించే సమయం వస్తుంది (అపో. 2:36). అయితే ఆ సమయం అప్పటికి యింకా రాలేదు.

## లోయలో: యేసు దిగియుండుట

## (మత్తయి 16:21-28; మార్కు 8:31-38; లూకా 9:22-27)

భవిష్యత్తును గూర్చి నేర్చుకొనడానికి తన శిష్యులు సిద్ధంగా ఉన్నట్టు యేసు తలంచినందున, ఆయన సంఘ స్థాపనను గూర్చి ప్రస్తావించారు. అయినా, దానికి జతచేయబడిన దానిని అంగీకరించడానికి వారు సిద్ధపడలేదు. మరణంలేకుండ సంఘం ఉండేదే కాదు. సంఘమంటే ఆయన రక్తంచే రక్షింపబడిన జనులు (ఎఫెసీ. 5:23, 25; అపో. 20:28 చూడు). తాను మృతినొందాలనే విషయం వారికి తెలిపే సమయం ఆసన్నమయ్యింది.

### తాను అనుభవించబోయే అవమానముచే భారభరితమైయున్నాడు

గతంలో ప్రభువు తన మరణాన్ని గూర్చి గుప్తమైన మాటల్లో తెలిపారు (మత్తయి 9:15; 10:38; 12:38-40; యోహాను 2:19-22; 3:14, 15), కాని యిప్పుడు ఆయన విశేషణాలతో మాట్లాడడం మానినట్టున్నారు: "అప్పటినుండి తాను యెరూషలేమునకు వెళ్లి పెద్దల చేతను ప్రధాన యాజకులచేత శాస్త్రుల చేతను అనేక హింసలు పొంది, చంపబడి, మూడవ దినమున లేచుట అగత్యమని యేసు తన శిష్యులకు తెలియజేయ మొదలుపెట్టగా" (మత్తయి 16:21). పెద్దలు ప్రధానయాజకులు శాస్త్రులు అంటే సన్‌హెడ్రిన్ను సూచిస్తుంది,[36] అందులో ఈ మూడు భాగాలు ఉంటాయి. నీ మనస్సులో "must" (వలెను) అనే మాటను ఉంచుకో: దేవుని సంకల్పమును ఉద్దేశాలను నెరవేర్చడానికి ఆయన తీర్మానించుకొనియున్నారు (యోహాను 6:38) "మనుష్యకుమారుడు అనేక హింసలుపొంది, ... చంపబడి, మూడు దినములైన తరువాత లేచుట అగత్యమని ఆయన వారికి బోధింప నారంభించెను" అని మార్కు రచన చెప్తుతుంది (మార్కు 8:31).

**అతనిని ఆవరించిన అపార్థం భారమగుట**

శిష్యులు గ్రహించి అంగీకరించునట్లు ప్రభువు ప్రతిపాదన వారికి తేటగా లేదు. వారి జీవిత కాలమంతా, మెస్సీయ రాజ్యము రాజకీయమైనదని నేర్చుకున్నారు. అందువలన, క్రీస్తు మరణాన్ని గురించిన ప్రతిపాదన అర్థరహితంగా ఉంటుంది. మత పరమైన అపార్థాలలో పెరిగి, తరువాత సత్యాన్ని గూర్చిన గ్రహింపుకువస్తే, వారి పోరాటాన్ని నీవు గ్రహించగలవు.

ప్రభువు ప్రకటనతో ప్రత్యేకించి పేతురుకే సమస్య ఏర్పడింది. యేసే క్రీస్తు, మెస్సీయా అని అతడు యిప్పుడే ఒప్పుకున్నాడు! తన మనస్సులో, యేసు సాగిపోయి తన రాజ్యాన్ని, భౌతిక రాజ్యాన్ని స్థాపిస్తాడని నమ్మిక కలిగినవాడై యున్నాడు! అపొస్తలులకు సంబంధించినంత మట్టుకు, ఏలుబడి చేసే మెస్సీయ భావనకు చనిపోయే మెస్సీయ అనే ఆలోచన సమర్థననివ్వదు.[37] అందువలన క్రీస్తును దిద్దడానికి తానే ప్రయత్నించాడు!

తక్కిన శిష్యుల యెదుట యజమానుని గౌరవం పోగొట్టగోరక, పేతురు ఆయనను "ప్రక్కకు తీసికొనిపోయాడు." వారు ఒంటరిగా ఉన్నప్పుడు, "ప్రభువా, అది నీకు దూరమగునుగాక, అది నీకెన్నడు కలుగదు" అని ఆయనను గద్దింపసాగాడు (మత్తయి 16:22). ఈ సందర్భంలో పేతురు ప్రదర్శించిన సాహసం గ్రహింప శక్యము కానిదైయుంది – అయితే ప్రభువును వెంబడిస్తున్నామని చెప్పుకునే ప్రజల్లో ఆయనకు తెలిసినదానికంటె తమకే ఎక్కువ తెలుసుననుకునే వారున్నారు.

ఈ అపొస్తలుని ప్రభువు యిప్పుడు గద్దించినంత కఠినంగా మరెన్నడు గద్దించినట్టు లేరు: "ఆయన పేతురువైపు తిరిగి, సాతానా, నా వెనుకకు పొమ్ము ..." (మత్తయి 16:23). దీనికి కొంచెం ముందుగా, "పేతురువు," నా నమ్మదగిన "రాయివి" అన్నట్టు ఆయన అతనిని పిలిచాడు. ఇప్పుడు అతన్ని – "సాతానా," దయ్యపు సంబంధమైన తన విరోధి అని పిలిచాడు.[38] తన గమ్యంనుండి తన్ను (తప్పించేవాడు) తప్పించ ప్రయత్నించే వాడు సాతాను. తన గమ్యం నుండి తన్ను తప్పించ ప్రయత్నించడంలో పేతురు అపవాది పరికరమయ్యాడు.[39]

పేతురు సమస్య ఏమంటే, పేతురు సిలువను దైవికమైన దృష్టిలోగాక మానవ దృష్టితో చూస్తున్నాడు. "నీవు మనుష్యుల సంగతులనే తలంచుచున్నావు గాని దేవుని సంగతులను తలంచకయున్నావని (ఆయన) పేతురుతో చెప్పెను" (మత్తయి 16:23).

రానున్న మరణముతో ప్రభువు మనస్సు భారభరితమైయుంది (మత్తయి 26:38, 39). ఈ భారానికి తోడు ఆయన రాజ్యము యొక్కయూ, ఆయన పరిపాలన యొక్క స్వభావాన్నీ తన శిష్యులు అర్థం చేసికొడంలో తప్పిపోయారు. మరణం లేని మకుటం,[40] సిలువలేని కిరీటం, హింసలేని స్తుతిని వారు కోరుతున్నారు.

యేసు తన శిష్యులందరిని పిలిచి వారితో యిలా చెప్పారు,[41]

> అప్పుడు యేసు తన శిష్యులను చూచి – ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును దక్కించుకొన గోరువాడు దాని పోగొట్టుకొనును, నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును. ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతని కేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు? (మత్తయి 16:24–

26; మార్కు 8:34-37; లూకా 9:23-25లను కూడా చూడు).

ఆయన యింకను యిలా అన్నారు: "వ్యభిచారమును పాపమును చేయు ఈ తరమువారిలో నన్ను గూర్చియు నా మాటలను గూర్చియు సిగ్గుపడువాడెవడో, వానిని గూర్చి మనుష్యకుమారుడు తన తండ్రి మహిమగలవాడై పరిశుద్ధ దూతలతోకూడ వచ్చునప్పుడు సిగ్గుపడును" (మార్కు 8:38). ఈ మాటలకు సాధారణమైన వర్తింపు ఉంది. కాని ఆయన మరణమును గూర్చి ప్రభువు మాట్లాడిన మాట విషయంలో పేతురు యిప్పుడే "సిగ్గుపడ్డాడు."

ఆయన గద్దింపులో, "తన తండ్రి మహిమగలవాడై పరిశుద్ధ దూతలతో కూడ వచ్చునప్పుడు" అని ప్రస్తావించారు. తన శ్రోతలకు ఆయన యిచ్చే హామి ఏమంటే – "మనుష్యకుమారుడు తన తండ్రి మహిమగలవాడై తన దూతలతో కూడ రాబోవు చున్నాడు. అప్పుడాయన ఎవని క్రియల చొప్పున వారికి ఫలమిచ్చును" (మత్తయి 16:27). రెండవ రాకడను గూర్చి యిది తేటైన ప్రవచనమైయుంది. ఈ నూతన ప్రత్యక్షత అంతటితో అపొస్తలుల మనస్సులు గిర్రున తిరిగి ఉంటాయి!

తన మరణాన్ని ప్రవచించినంత మాత్రాన ఆయన రాజ్యస్థాపనకు సంబంధించిన (ప్లాను) ఏర్పాట్లను వదలుకున్నట్టు కాదని ప్రభువు తన శిష్యులకు అభయమిస్తూ యిలా తీర్మానించారు: "మరియు ఆయన – ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచిచూడరని[42] నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మార్కు 9:1; మత్తయి 16:28; లూకా 9:27లను కూడా చూడు). "బలముతో" అనే ప్రయోగాన్ని గమనించు. తన తండ్రి యొద్దకు క్రీస్తు ఆరోహణం కాకముందు, "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందుదురు" అని ఆయన చెప్పబోతారు (అపొ. 1:8). "మీరు పై నుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడి" అని సూచించారు (లూకా 24:49). ఆరోహణమైన పది దినాలకు, పెంతెకొస్తను యూదుల పండుగ దినాన, పరిశుద్ధాత్మ వారి మీదికి దిగివచ్చాడు (అపొ. 2:1-4). సంఘ/రాజ్యం కదతానన్న తన వాగ్దానాన్ని ప్రభువు నెరవేర్చారు (అపొ. 5:11; 8:1; కొలస్సీ. 1:13; ప్రకటన 1:6, 9).[43]

వారి జీవిత కాలంలో శక్తితో రాజ్యం వస్తుందనే క్రీస్తు మాటల భావాన్ని అపొస్తలులు గ్రహించారా? లేదు. సంఘ స్థాపనను గూర్చిన ఆయన ప్రకటనను గూర్చిగాని, ఆయన రెండవ రాకడను గూర్చిగాని వారు గ్రహించిన వారు కారు–కాని భీజాలు మాత్రం నాటబడ్డాయి.

## పర్వత శిఖరం మీద: యేసు ప్రోత్సహింపబడ్డాడు

## (మత్తయి 17:1-13; మార్కు 9:2-13; లూకా 9:28-36)

తరువాత కొద్ది దినాల్లో ఏమి జరిగిందో సువార్త రచనలు చెప్పలేదు. వారి జీవితాలలో యింతవరకు తాము బోధింపబడిన దానితో యిప్పటి యేసు మాటలతో సంధిచేయుటంలో ఉద్రిక్తత పెదిగిందని మాత్రమే మనం ఊహించగలం. ఆ సమయాంతంలో, మరొక పర్వతాగ్ర అనుభవానికి ప్రభువు సిద్ధంగా ఉన్నట్టున్నారు – అక్షరార్థంగా ఆయన అలాటి అనుభవాన్నే పొందారు.[44]

## పర్వతం మీదికి: యేసు సిద్ధపడ్డారు

> ఆరు దినములైన తరువాత యేసు పేతురును యాకోబును అతని సహోదరుడైన యోహానును వెంటబెట్టుకొని యెత్తయిన యొక కొండమీదికి ఏకాంతముగా పోయి వారి యెదుట రూపాంతరము పొందెను. ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను; ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లనివాయెను. ఇదిగో మోషేయు ఏలీయాయు వారికి కనబడి ఆయనతో మాటలాడుచుండిరి (మత్తయి 17:1-3).

మోషే, ఏలీయా, క్రీస్తుల మధ్య జరిగిన చర్చాంశాన్ని గూర్చి లూకా యిలా దాఖలు చేశాడు: "వారు మహిమతో అగపడి, ఆయన యెరూషలేములో నెరవేర్చబోవు నిర్గమనమును గూర్చి మాటలాడుచుండిరి" (లూకా 9:31). "నిర్గమనము" అన్న స్థలంలో "మరణము" అని చదువు మెస్సీయ మరణించడమనే భావనతో శిష్యులు సతమత మౌతున్నారు. అన్ని యుగములలోను నమ్మకస్థులైనవారి కొరకు ఆయన మరణం ఎంత అవసరమో పాత నిబంధన నాయకులకు తెలుసు (హెబ్రీ. 9:15).

అనుభవంలో మునిగి తేలినవారై, ఏమి అనాలో ఎటూ తోచనివాడై (మార్కు 9:6), "పేతురు – ప్రభువా, మన మిక్కడ ఉండుట మంచిది; నీకిష్టమైతే ఇక్కడ నీకు ఒకటియు మోషేకు ఒకటియు ఏలీయాకు ఒకటియు మూడు పర్ణశాలలు కట్టుదుమని యేసుతో చెప్పెను" (మత్తయి 17:4). "అతడు ఇంకను మాటాలాడుచుండగా ఇదిగో ప్రకాశ మానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను; ఇదిగో ఈయన నా ప్రియకుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి పుట్టెను" (మత్తయి 17:5). ఆ శబ్దము పలికిన తరువాత, "వారు కన్నులెత్తి చూడగా, యేసు తప్ప మరి ఎవరును వారికి కనబడలేదు" (మత్తయి 17:8; మార్కు 9:8 చూడు).

ఈ దర్శనము తన శిష్యుల మేలుకొరకు: ఇది పేతురు ఒప్పుకోలును స్థిరపరచింది మరియు యెరూషలేములో రానున్న తన మరణమును గూర్చిన క్రీస్తు మాటలను స్థిరపరచింది. ఆయన వారికి ఏమి చెప్పినా సరే, వారు ఆయన మాటలే వినాలని అది అపొస్తలులకు స్థిరపరచింది!

ఇంతకుముందు జరుగని ఈ సంభవం ప్రభువు ప్రయోజనం కొరకు కూడా జరిగింది. ఆయన మరణం ప్రాముఖ్యతను తన అపొస్తలులు గ్రహించ లేదు – కాని మోషే ఏలీయాలు గ్రహించారు. మనుష్యులు ఆయనను నిరాకరించవచ్చుకాని దేవుడు ఆయనను నిరాకరించడు. క్రీస్తు బాప్తిస్మం సమయంలో తండ్రి పరలోకం నుండి పలికి, ముప్పది సంవత్సరాల ఆయన సిద్ధపాటు కాలానికి ఆమోద ముద్ర వేశాడు. ఇప్పుడు ఆయన వ్యక్తిగతమైన సువార్త పరిచర్యకును ఆమోద ముద్రను వేశాడు. ఈ విధంగా రానున్న కష్ట సమయం కొరకు పరలోకము ప్రభువైన యేసును సిద్ధపరచింది.

## పర్వతానికి దిగువన: శిష్యులు ఎటుతోచనివారైయున్నారు

"వారు కొండదిగి వచ్చుచుండగా – మనుష్యకుమారుడు మృతులలో నుండి

లేచువరకు ఈ దర్శనము మీరు ఎవరితోను చెప్పకూడదని యేసు వారి కాజ్ఞాపించెను" (మత్తయి 17:9). తన మరణాన్ని గూర్చిన తన ప్రకటనలో, క్రీస్తు తన పునరుత్థానాన్ని ప్రస్తావించారు (మత్తయి 16:21), అయితే యిప్పుడు ఆ సంఘటన సమయాన్ని సూచించేదిగా ఆయన ఉపయోగించారు. మరోసారి, ఆయన శిష్యులు దిగ్భ్రమ చెందారు. "మృతులలోనుండి లేచుట అనగానేమో"యని వారు తర్కించుకొనిరి (మార్కు 9:10). ప్రభువు తరచుగా ఉపమానాలతో బోధించియున్నందున (మత్తయి 13:35), ఆయన అలంకార భాష ఉపయోగించినట్టు వారు తలంచియుంటారు.

"మృతులలో నుండి లేచుట" అంటే అర్థమేమో వారు ప్రభువును అడుగలేదు. కాని వారిని బాధించిన మరియొక దానిని గూర్చి వారు ఆయనను అడిగారు. వారు ఏలీయాను చూచారు. అయితే ఆ ప్రవక్త ఆయన సువార్త ప్రారంభ సమయంలోగాక, ముగించే సమయంలో కన్పించాడు "అప్పుడాయన శిష్యులు – ఈలాగైతే ఏలీయా ముందుగా రావలెనని శాస్త్రులెందుకు చెప్పుచున్నారని అయననడిగిరి" (మత్తయి 17:10).

బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్యలో ఏలీయా రాకడను గూర్చిన ప్రవచనాలు నెరవేర్చబడ్డాయని క్రీస్తు ముందుగానే నొక్కి చెప్పారు (మత్తయి 11:14; లూకా 1:17).[45] అయితే కొండమీద ఏలీయా ప్రత్యక్షమవ్వడం అపొస్తలులను తబ్బిబ్బు చేసింది. ఏలీయా ముందుగనే వచ్చాడనీ వివరించారు (మత్తయి 17:12). "అప్పుడాయన బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి తమతో చెప్పెనని శిష్యులు గ్రహించిరి" (మత్తయి 17:13).

## ముగింపు

క్రీస్తు కొండ దిగివచ్చినప్పుడు, మరొక లోయలో ఆయన తన్ను కనుగొన్నారు అది దయ్యముపట్టిన యొక పనివానిని బాగుచేయు సామర్థ్యం లేని ఆయన శిష్యులవలన ఏర్పడింది (మత్తయి 17:14–16) – అయితే దాన్ని గూర్చి మనం తరువాత పాఠంలో చదువుతాం. ప్రస్తుతానికి, యిప్పటి పాఠం నుండి రెండు వర్తింపులు చేసికొంటాం. మొదట, ఉద్వేగంగా, మన ఎత్తులు పల్లాలు వచ్చినప్పుడు, ప్రభువు మనలను అర్థంచేసికోగలరు. ఆయన అక్కడున్నారు. రెండవది, మనం ప్రభువును నిరాశపరచినప్పుడు సయితం, ఆయన మనలను ప్రేమిస్తారు. ఈ పాఠంలో, ప్రభువు పలురకాలైన ఉద్వేగాలను అనుభవించారు. కాని వాటిలో అతి ప్రధానమైన ఆయన ఉద్వేగం ప్రేమ. ఆయన శిష్యులు ఆయనను నిరాశపరచినప్పుడు సయితం, ఆయన వారిని ప్రేమించారు. "ఆయన వారిని అంతమువరకు ప్రేమించెనని" వారిలో ఒకడు వ్రాశాడు (యోహాను 13:1). అది నిన్ను ఆదరించి నీ మనస్సుకు శాంతి కలిగించనట్లయితే, యిక ఏదియు నీకు కలిగించదు.

## నోట్సు

**విశ్వాసం పరీక్షించబడింది**

ఈ భాగాన్ని "విశ్వాసం పరీక్షింపబడింది" విధానంలో సంధింపవచ్చు. Warren

Wiersbe.[46] అవుట్‌లైన్ – (1) విశ్వాసం లేదు: క్రీస్తు సవాలెదురైంది (పరిసయ్యులు, సద్దూకయ్యులు యేసును పరీక్షించారు) (2) అల్పవిశ్వాసము: క్రీస్తును అపార్థం చేసికొన్నారు (పరిసయ్యుల పులిపిండిని అపొస్తలులు అపార్థం చేసికొన్నారు) (3) రక్షించు విశ్వాసము: క్రీస్తును స్వీకరించారు (మంచి ఒప్పుకోలు దాని వెంట ప్రభువు ఉపదేశం) (4) ఎదుగుచున్న విశ్వాసము: క్రీస్తును వెంటాడారు (మత్తయిలో సూచింపబడిన సవ్వాలు మత్తయి 16:24–27లో) (5) సమర్పణతో కూడిన విశ్వాసం: క్రీస్తు హెచ్చింపబడ్డారు (రూపాంతరం)

### "పులిపిండిని గూర్చి జాగ్రత్త"

"పులిపిండిని గూర్చి జాగ్రత్త" అనే దాని మీద ప్రసంగం చేయవచ్చు (మత్తయి 16:6; మార్కు 8:15), ప్రభువు సూచించిన మూడు గుంపులను ప్రస్తావించు. (పాఠంలో వారిని గూర్చి చెప్పిన సంగతులను చదువు. "క్రీస్తు జీవితం, భాగం 1లో" చూడు.) (1) పరిసయ్యులు: "వేషధారణ విషయమై జాగ్రత్త (లూకా 12:1). (2) సద్దూకయ్యులు: అవిశ్వాసమును గూర్చి జాగ్రత్త. (3) "హేరోదీయులు" అవిధేయతను గూర్చి జాగ్రత్త.

### "క్రీస్తు యొక్క సరియైన భావాలు"

జిమ్మి ఆలెన్ పాఠమిది – యేసు యొక్క సరియైన భావం.[47] మత్తయి 16:14లో అపొస్తలులు జవాబు మీద ఈ పాఠం అధారపడియుంది. (1) యేసు బాప్తిస్మమిచ్చు యోహానును పోలియున్నాడు: ఆయనకు ఒప్పుదల ఉంది. (2) యేసు ఏలీయాలా ఉన్నాడు: ఆయనకు ధైర్యముంది. (3) యేసు యిర్మీయా వంటి వాడు: ఆయనకు కనికరముంది. (4) యేసు యింకను అధికమైన వారు; ఆయన క్రీస్తైయున్నారు.

### అధికమైన చర్చనీయాంశం

మంచి ఒప్పుకోలు, సంఘమునుకట్టుదును అనే వాటి మీద అనేక ప్రసంగాలు చేయబడ్డాయి. అలాటి రెండు ప్రసంగాలు ట్రూత్ ఫర్ టుడేలో ప్రచురించాడు.[48] "కట్టబడుతున్న యిల్లు" (1) ఆత్మసంబంధమైన కట్టడం; (2) ఆత్మసంబంధమైన శిల్పి; (3) ఆత్మసంబంధమైన పునాది; (4) అత్మసంబంధమైన సామాగ్రి; (5) ఆత్మసంబంధమైన గమ్యం.

"అలా కాదు, ప్రభువా!" అనే ప్రసంగానికి– క్రీస్తును దిద్ద ప్రయత్నించిన పేతురు సాహసము ఆధారంగా ఉంటుంది. ప్రజలకు యిష్టం కాని క్రీస్తు బోధలను సూచించడం "నిన్ను నీవు ఉపేక్షించుకోవాలి"; "అలా కాదు ప్రభువా!" బాప్తిస్మం దేవుని రక్షణ పథకంలో భాగం. "అలా కాదు ప్రభువా!" వగైరాలు.

మత్తయి 16:24–26; మార్కు 8:34–37, మరియు లూకా 9:23–25 పలురకాలైన ప్రసంగాలకు దారితీసింది: "శిష్యత్వపు వెల," "లాభనష్టాల ప్రతిపాదన," "నీ ఆత్మ ఖరీదెంత?" "మానవునికి అది ఏ లాభమును తెచ్చును."

యేసు ప్రార్థనా జీవితం మీద ప్రసంగం. ఈ పాఠంలో రెండు ముఖ్యమైనవి ఉన్నాయి (లూకా 9:18, 28).

"జీవితంపై రెండు దృక్పథాలను" చార్టును వారన్ వెర్స్‌బె తయారు చేసారు.

---

సూచనలు

[1]ఈ సంచికలో "విజయం యొక్క అపాయం" అనే పాఠమును ఆరంభం నుండి చదువు. [2]ఈ పట్టణాలను దేశపటంలో చూడు. [3]సద్దూకయ్యుల పూర్వచరిత్రకొరకు "క్రీస్తు జీవితం, భాగం 1లో" చూడు. [4]పరిసయ్యులు సద్దూకయ్యులను గూర్చి మరల చదువుతాం. – "ప్రశ్నల దినం" [5]సామాన్య పని అందరిని ఏకము చేయును. [6]అసలు గ్రీకు అక్షరార్థంగా "పరలోకమునుండి" అని తర్జుమా చేయవచ్చు. [7]ఈ అంశమును గూర్చి గతంలోని చర్చను "క్రీస్తు జీవితం, భాగం 2లో" చూడు. [8]"రాత్రులందు ఎరుపు ఆకాశము, కాపరులు ఆనందం, ఉదయమున ఎరుపు ఆకాశము, కాపరుల హెచ్చరిక" (William Barclay, *The Gospel of Matthew*, rev. ed., vol. 2, The Daily Study Bible Series [Philadelphia: Westminster Press, 1975], 129). [9]కొన్ని సంవత్సరాలుగా యూదులు ఎదురు చూస్తున్న "సమయం" వచ్చిందని యేసు చేసిన "సూచక" క్రియలు సూచించు చున్నాయి. [10]"యోనాను గూర్చిన సూచక క్రియ," "క్రీస్తు జీవితం, భాగం 2లో" చదువు.

[11]దేశపటాన్ని చూడు. [12]సద్దూకయ్యుల యొక్కయు – హేరోదుయొక్కయు పులిపిండి అనేవి వ్యత్యాసంగా చర్చించవచ్చు. [13]"క్రీస్తు జీవితం, భాగం 2ను" చూడు. [14]ఈ సంచికలోని పులిపిండిని గూర్చి చర్చను రివ్యూ చేయుము. [15]దేశపటాన్ని చూడు. [16]ఇతరుల వ్యక్తిత్వంలోను సమస్యలోను తన్నుతాను ఏకీభవింపజేసికొనడం. [17]ఈ గుడ్డివాని స్వస్థతను గూర్చి మార్కు మాత్రమే వర్ణించాడు. [18]బేత్సయిదా – జూలియస్ అనే దాన్ని దేశపటం మీద చూడు. [19]దానిపై చర్చను ఈ సంచికలో తిరిగి చదువు. [20]ఈ అద్భుతం క్రమేణా జరిగిందంటారు. ఇలాటి భాషా ప్రయోగం అపార్థానికి దారితీయవచ్చు.

[21]"ప్రతివానికి ఎవడో ఒకడు కావాలి," "యజమానుని కలిసికో"లోని చర్చను చూడు. [22]ప్రజాభిప్రాయం మీద సత్యాన్ని నీవు కనుగొనలేవనడానికి యిది మంచి ఉదాహరణ. [23]ఈ సంచికలో "ఒక పారంపర్యాచారం ఎప్పుడు చెడ్డదవుతుంది' ' అనే పాఠంలోని 27వ ఫూట్ నోట్ చూడు. [24]"మంచి ఒప్పుకోలు" అనే ప్రయోగం 1 తిమోతి 6:12, 13లో కన్పిస్తుంది. [25]యేసును ఒప్పుకొనడంలోని పదముల ప్రాముఖ్యత – "రక్షణకు ప్రతివాని మార్గదర్శి: ట్రూత్ ఫర్ టుడే (డిశంబరు 1999): 15–17 చూడు. [26]బర్‌యోనా అనేది హెబ్రీ పదం – "యోనా కుమారుడా" అని అర్థం. [27]పేతురు యితరుల పొందని ప్రత్యక్షత ఏదీ పొందలేదు. యేసును గూర్చిన సందేశమూలం దేవుడేగాని నరుడు కాడని దాని భావం. [28]పేతురు మొదట పోపు అనడానికి మత్తయి 16:18, 19 వారి తొలి రుజువుగా చూపుతారు. [29]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*, ed. John R. Kohlenberger III with James A. Swanson (Minneapolis: Bethany House Publishers, 1984), 974. [30]సంఘం కేవలం పేతురుమీద కట్టబడలేదు. మత్తయి 16ను ఎఫెసీ 2ను తికమక చేయకూడదు. ఎఫెసీ. 2:20లోని భావము ఏమంటే – అపొస్తలులు, ప్రవక్తల యొక్క ఉపదేశం మీద సంఘం కట్టబడింది. మరియు వారి బోధ క్రీస్తునందు కేంద్రీకృతమైయుంది. (1 కొరింథీ. 2:2; గలతీ. 6:14 చూడు).

[31]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard publishing Co., 1914), 412. [32]"సంఘము" తర్జుమా చేయబడిన గ్రీకు పదం – "సంఘము" అను పద అర్థమునకు అనుబంధపు పాఠములో చూడు. మరియు "రక్షణకు ప్రతివాని మార్గదర్శి," ట్రూత్ ఫర్ టుడే (డిశంబరు 1999): 25–26 చూడు. [33]"కార్య గ్రంథం భాగం 1లో" పాతాళముమీద చర్చను చూడు. [34]సంఘంలోని ప్రతి సభ్యుడు చనిపోయినా, ఇది సంఘాన్ని నాశనం చేయలేదు. ఎందుకంటే సంఘ రాజ్యమునకు విత్తనము దేవుని వాక్యము (లూకా 8:11). వాక్యము అక్షయమైనది గనుక (1 పేతురు 1:23–25), సంఘం ఎప్పుడైనా ఉంటుంది – కనీసం విత్తనం రూపంలోనైనా. [35]ఈ వచనాన్ని తర్జుమాలు అక్షరార్థంగా తర్జుమా చేయలేదు. [36]సన్‌హెడ్రిన్ క్లుప్త చర్చకు "క్రీస్తు జీవితం, భాగం 1ని" చూడు. [37]మూడు దినాల తరువాత లేస్తానని క్రీస్తు చెప్పినా, అపొస్తలులకది అర్థరహితంగానే ఉంది (మార్కు 9:10) [38]సాతాను అనే మాటకు అక్షరార్థం "విరోధియని."

[39]అరణ్యంలో వచ్చిన శోధనలలో సిలువ లేకుండ రాజు కమ్మని. ("క్రీస్తు జీవితం, భాగం 1ని" రివ్యూ చేయుము). [40]"diadem"అంటే రాజు ధరించే కిరీటం.

[41]మార్కు 8:34 ప్రకారం, అక్కడ నిలిచియున్న యితరులతో కూడ ఆయన ఈ మాటలు పలికారు. [42]కనీసం అక్కడ నిలిచియున్న ఒకడు – యూదా – రాజ్యము స్థాపింపబడక ముందే మరణించాడు, కాని ఎక్కువ మంది మరణం రుచి చూడలేదు. (అప్పటికి). [43]క్రీస్తు తన రాజ్యాన్ని యింకా స్థాపించలేదనే వారు మార్కు 9:1 తంటాలు పడతారు ఇది రూపాంతరానికి సంబంధించిదని చెప్పి, కొందరు తప్పించుకోబోతారు. ఇలా వ్యక్తపరచిన దానిని రూపాంతరానికి సూచించినవారు నిశ్చయంగా తప్పుచేస్తారు, ఎందుకంటే ఆ సమయంలో గోచరమయ్యే ఏ రాజ్యము స్థాపించబడలేదు. (McGarvey and Pendleton, 417). [44]ఈ సంభవం మీద సంపూర్ణ చర్చకు, "క్రీస్తు జీవితం, భాగం 4లోని" తొలి ప్రసంగాన్ని చూడు. [45]"క్రీస్తు జీవితం, భాగం 2లోని" చర్చను చూడు. "క్రీస్తు జీవితం, భాగం 1ని" కూడా చూడు. [46]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 56-60. [47]Jimmy Allen, "The Right View of Jesus," *What Is Hell Like*? *and Other Sermons* (Dallas: Christian Publishing Co., 1965), 86-118. [48]"ప్రతి వానికి మరొకరు కావాలి" అనే పాఠాన్ని యజమానుని కలిసికో లో చూడు. [49]Jim Bill McInteer, "A House Under Construction" (Tract) (Nashville: 20th Century Christian, n.d.). [50]Wiersbe, 60.

[51]Bobby Rozzell, Lecture on"The Church," Eastside church of Christ, Midwest City, Oklahoma, 8 August 2001.

---

## "సంఘమును" పద భావం

గ్రీకు *ekklesia* అనే పదం నుండి యిది తెనిగించబడింది. *ekklesia* అనేది సంయుక్త పదం "పిలుపు" (*kaleo*) *ek* అంటే "వెలుపలికి" *ekklesia* అనే గ్రీకు మాటకు భావం – బయటికి పిలువబడినవారు. ఆరాధించే కూడికకు, స్థానిక సంఘానికి, సువార్తచే పిలువబడినవారికందరికి (2 థెస్స. 2:14) వర్తిస్తుంది. క్రీస్తుతో నూతన బాంధవ్యానికి– "ఈ పునాది బండమీద … నేను నా సమాజమును కట్టుదును వారు దేవునిచే పిలువబడినవారు" అని *Simple English Bible* అంటుంది. సంఘమంటే కేవలం పిలువబడిన ప్రజలేగాక, "ఉద్దేశం కలిగియున్న కూడిక, ఒక కారణమునుబట్టి ఏకంగా ఉంటానికి పిలువబడినవారు" సంఘంగా మన పని దేవుని చిత్తాన్ని జరిగించడానికి ఒకరినొకరు పురికొల్పుకొనుటయని Bobby Rozzel నొక్కి పలికాడు (హెబ్రీ. 10:24).[51]